పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# అందరూ ఇంట్లో ఉండగానే భారీ చోరీ – 39 కాసుల బంగారు ఆభరణాల అపహరణ

## కిలో వెండితోపాటు రూ. 40 వేలు నగదు -పైడిపర్రులో తెల్లవారుజామున ఘటన

**తణుకు, ఫిబ్రవరి 28(ప్రభాత వార్త):** సమయం శుక్రవారం తెల్లవారుజామున 4.15... అప్పుడే ఇంటి యజమాని లేని ఇంటి ఆరుబయట బాత్‌రూమ్‌కు వెళ్లారు... భార్య ఇంట్లోనే బెడ్‌రూమ్‌లో పడుకున్నారు... ఇదే సమయంలో దొంగ ఇంట్లోకి చొరబడి మంచం పక్కనే ఉన్న బీరువా తెరిచి అందులో దాచుకున్న 39 కాసుల బంగారు ఆభరణాలు, కిలో వెండి వస్తువులు, రూ. 40 వేలు నగదును ఎత్తుకెళ్లాడు. దొంగతనం చేసి పారిపోతున్న దొంగకు ఎదురుపడిన ఇంటి యజమాని ఆపే ప్రయత్నం చేసినప్పటికీ తోసుకుని మరీ పారిపోయాడు. అతని వెంట పరుగులు తీసినప్పటికీ వీధి చివర అప్పటికే బైక్‌పై వేచి చూస్తున్న మరో వ్యక్తితో పరారయ్యాడు. తణుకు మండలం పైడిపర్రు గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తాటికాయల వెంకటేశ్వరరావు,



వీరమణి దంపతులు ఒక గదిలో నివాసం ఉంటుండగా పక్క గదిలోనే కుమారుడు, కోడలు ఉంటున్నారు. గురువారం రాత్రి మనవరానికి మంచంపై పడుకోబెట్టుకుని వీరమణి నిద్రపోయారు. పక్కనే కింద సత్యనారాయణ పడుకున్నారు. ఉదయం సుమారు 4.15 గంటల సమయంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయట ఉన్న బాత్‌రూముకు వెళ్లారు. అప్పటికే కాపు కాసిన దొంగ



7వ పేజీలో

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతం కంటే మెరుగైన ఓటింగ్ శాతం నమోదు..



**ఏలూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలయినప్పటి నుంచి జిల్లా యంత్రాంగం నిర్విరామంగా ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి నేతృత్వం, నిరంతర పర్యవేక్షణతో పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో ప్రధాన ఘట్టమైన పోలింగ్ ప్రక్రియలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగాయి. పట్టభద్రుల నియోజవర్గ పరిధిలో 456 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరిగింది. మొత్తం 3,14,984 మంది





ఓటర్లకు గాను 2,18,902 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 69.50 గా నమోదైయింది. 2019 ఎన్నికల కంటే తాజా ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగింది. గత ఎన్నికల్లో 2,93,794 మంది ఓటర్లు ఉంటే వారిలో 1,92,137 మంది (65.40)ఓటుహక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుతం ఈ పోలింగ్ శాతం గతం కంటే 4.09 శాతం పెరిగింది.

# గుండుగొలను వద్ద వంతెన నిర్మాణానికి రూ.4.50 కోట్లు విడుదల

**ఏలూరు టౌన్ , ఫిబ్రవరి 28, ప్రభాత వార్త :** ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేసిన అవిరళ కృషి ఫలించింది. ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబీ) నిర్మాణానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. రూ.4.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే వంతెన నిర్మాణ పనులకు సంబంధించి అధికారులు ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. ఫలితంగా దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఏలూరు జిల్లా గుండుగొలను సమీపంలోని గరుడ హోటల్ వద్ద జాతీయ రహదారికి (ఎన్.హెచ్ 16) ఒకవైపు నుంచి మరోవైపు వెళ్ళేందుకు అవకాశం లేకపోవడంతో తరచూ ఇక్కడ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పలువురు మృత్యువాత పడగా మరికొందరు గాయాల పాలయ్యారు. ఏలూరు ఎంపీగా బాధ్యతలు చేపట్టిన పుట్టా మహేష్ కుమార్ దృష్టికి స్థానికులు ఈ సమస్యను తీసుకొచ్చారు. తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ కి విజ్ఞప్తి చేశారు. పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు రాకపోకలు సాగించడానికి వీలుగా వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు కోరుతూ కేంద్రమంత్రిని స్వయంగా కలిసి ఎంపీ మహేష్ కుమార్ వినతిపత్రం చేశారు. ఇక్కడ నెలకొన్న సమస్య తీవ్రతను ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి వివరించారు. ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.50 కోట్లు



మంజూరు చేసింది. దీంతో ఎన్.హెచ్ అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి వంతెన నిర్మాణ పనులను గుత్తేదారుకు అప్పగించారు.

# భవిష్యత్తును అభివృద్ధి పథంలో నడిపే బడ్జెట్

**తణుకు, ఫిబ్రవరి 28 ( ప్రభాత వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును అభివృద్ధి పథంలోకి నడిపేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్ నిలుస్తుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శాసన సభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను రూ. 3.22 లక్షల కోట్లుతో ప్రవేశపెట్టి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేటాయింపులు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లకు ఎమ్మెల్యే రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రానికి అద్భుతమైన భవిష్యత్తును అందిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నూరుశాతం అమలు చేసే దిశగా కేటాయింపులు చేయడం అభినందనీయమన్నారు.ముఖ్యంగా అన్నదాత సుఖీభవ కోసం రూ. 6,300 కోట్లు, 2025%-%26 విద్యాసంవత్సరం నుంచి అమలు చేయబోయే తల్లికి వందనం పథకానికి రూ. 9,407 కోట్లు, ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం రూ. 6,705 కోట్లు మేర బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమన్నారు. అంతేకాకుండా బీసీ సంక్షేమానికిఇ రూ. 47,456 కోట్లు, పాఠశాల విద్యాశాఖకు రూ. 31,805 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.

# ప్రకృతి సాగుకు రైతులను ప్రోత్సాహించాలి:కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** రైతులను ప్రకృతి సాగుకు ప్రోత్సహించి, వారికి మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.నేలలో జీవవైవిధ్యాన్ని పెంపొందించేందుకు 2025-26 సం.కు పకృతి సాగుకు రూపొందించిన ముందస్తు ప్రణాళికపై జిల్లా స్థాయి కన్వర్జెన్సీ వర్క్ షాప్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన శుక్రవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు వాడని ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2024-25 సంవత్సరంలో 13 వేల ఎకరాలలో పకృతి పంటల సాగు చేయగా, ఈ సంవత్సరం 50 వేల ఎకరాలను లక్ష్యంగా చేసుకొని ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రకృతి సాగు వలన పురుగు మందులు ఖర్చు బాగా తగ్గుతుందని, పండించిన పంటలకు మార్కెట్ విలువ కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. రైతులను ప్రోత్సహించడంతోపాటు మార్కెటింగ్



వెసులుబాటును కూడా కల్పించినప్పుడే రైతులు పెద్ద ఎత్తున ప్రకృతి సాగుకు మళ్ళుతారన్నారు. గుర్రపు డెక్కన్ సద్వినియోగం చేసుకునేలా కంపోస్టుగా తయారుచేసి వినియోగించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు.

# అంతర్జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు

**చింతలపూడి ప్రభాత వార్త :** స్థానిక చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ , కెమిస్ట్రీ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ జె కె నరేంద్ర కుమార్ తొలి పలుకులతో ప్రారంభించి భవిష్యత్తును రూపొందించడంలో శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణలు మరియు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ సైన్స్ యొక్క ఔన్నత్యాన్ని కొనియాడారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమస్త మానవాళి సైన్స్ పై ఏ విధంగా ఆధారపడిందో గుర్తు చేశారు. సైన్స్ ఒక గొప్ప శక్తి అని, సైన్స్ ద్వారా ఏదైనా సాధ్యమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు జిజీ మౌనిక సెకండ్ బిఎస్సి విద్యార్థులు ఎస్ స్వరూప్, జి దినేష్, జె మధుమిత లతో భారతదేశంలో మొట్టమొదటి నోబెల్ ప్రైజ్ గ్రహీత అయిన సర్ సివి రామన్ చేసిన రామన్ ఎఫెక్ట్ ప్రయోగాన్ని ప్రయోగాత్మకంగా విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సైన్స్ విభాగ అధ్యాపకులు అందరూ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమం అద్భుతమైన విజయాన్ని సాధించిందని, సైన్స్ విద్య మరియు పరిశోధన యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేస్తుందని మరియు స్థిరమైన సాంకేతికంగా అభివృద్ధి చెందిన భవిష్యత్తును రూపొందించడంలో పరిశోధన కోసం చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విభాగ అధ్యాపకులు అందరూ అన్ని స్థాయిల్లో శాస్త్రీయ అవగాహన విద్యార్థుల్లో పెంపొందించడానికి సిద్ధంగా ఉన్నామంటూ కార్యక్రమాన్ని ముగించారు.

## విద్యార్థులకు వాస్తవికతతో కూడిన విద్యను బోధించాలి



**కైకలూరు ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):** సమాజం,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు వాస్తవికతతో జ్ఞానాన్ని అందించడం ద్వారా వారి సమగ్రాభివృద్ధికి దోహదం చేయడమే కాకుండా మంచి సమాజం నిర్మాణం జరుగుతుందని ఉమ్మడి కృష్ణాజిల్లా మానవతా కెరియర్ గైడెన్స్ చైర్మన్ డాక్టర్ సుధాబత్తుల విజయకుమార్ తెలిపారు.మండవల్లి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ శాఖ అధ్యక్షులు గుడివాడ గణేష్ ఆధ్వర్యంలో మండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి.ఎస్.ప్రసాద్ అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాబత్తుల విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు వాస్తవాలను ఆచరింప చేయడం ద్వారా వారు కోరుకున్న విజయాలు ఉత్తమమైన మార్గం ఏర్పడుతుందన్నారు. గత సంవత్సరం ఉత్తమ కనపరిచిన 6,7,8,9 తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్, మెమెంటో,ఆర్థిక ప్రోత్సాహాలను అందించారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి సత్తిబాబు,గుర్రం శ్యాం కుమార్, ఏఎంసీ చైర్మన్ జి.కృష్ణవేణి, వేణుగోపాలకృష్ణ, పరిసే కిన్నె బాబు,మానవత కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాంబాబు సేవలు ఎనలేనివి సమాచార శాఖ స్వర్ణలత

**ఏలూరు, ఫిబ్రవరి, 28: ప్రభాతవార్త :** నిబద్ధతతో పనిచేసిన ఉద్యోగి ప్రతీ ఒక్కరి మనస్సులో గుర్తుండిపోతారని సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత అన్నారు. సమాచార శాఖలో 32 సంవత్సరాలపాటు విశిష్ట సేవలందించి శుక్రవారం ఏ.వి. సూపర్ వైజర్ గా పదవీ విరమణ చేసిన చినగంధం రాంబాబు ను శుక్రవారం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ హాలులో పూలదండ, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ, ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, కానీ విధి నిర్వహణలో అంకితభావం, నిబద్ధతతో పనిచేసిన వారిని తోటి ఉద్యోగులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని, అటువంటి గుర్తింపును తెచ్చుకోవడమే ప్రతీ ఉద్యోగి జీవితానికి సార్ధకత అన్నారు. రాంబాబు తన విధులను సక్రమంగా నిర్వర్తించేవారన్నారు. జిల్లా పౌరసంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు మాట్లాడుతూ రాంబాబు తన ఉద్యోగ విధులను ఎంతో బాధ్యతతో నెరవేర్చేవరన్నారు. రాంబాబు పదవీ విరమణ పొందడం ఆ శాఖకు తీరని లోటన్నారు. ఈ సందర్భంగా ఏలూరు సమాచార శాఖ కార్యాలయ సిబ్బంది రాంబాబు దంపతులకు పూలమాలలు, శాలువాలతో సత్కరించి



నూతన వస్త్రాలు, జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామాంజనేయులు, ప్రముఖ పాత్రికేయులు జివి.ఎస్. ఎన్. రాజు, డివిజినల్ పిఆర్ఓ సిహెచ్ దుర్గాప్రసాద్, సమాచార శాఖ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ ఎం ఫ్రాన్సిస్, సర్. సి. ఆర్.రెడ్డి కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ ఎల్. వెంకటేశ్వరరావు, సమాచార శాఖ సిబ్బంది ధనుంజయరాజు, సౌరిప్రసాద్, టి. బాబురావు, పి . సాగర్, గంగాధర్, శారద, రత్నం, రేష్మ, రామారావు, సంధ్య, సమాచార శాఖ రిటైర్డ్ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తుకు పునాది ఈ బడ్జెట్

## - కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**భీమవరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల బడ్జెట్ ప్రవేశపెట్టిందని, పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అత్యుత్తమమైన బడ్జెట్ ఇది అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్పందిస్తూ పేదల సంక్షేమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం 3.2 లక్షల కోట్ల రూపాయలు నిధులు కేటాయించడం, తెలుగు భాష అభివృద్ధికి 10 కోట్లు కేటాయించడంతోపాటు సూపర్ సిక్స్ పథకాల అమలుకు పూర్తిస్థాయి నిధులు బడ్జెట్ లో కేటాయించడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. గతంలో కంటే మెరుగ్గా పరిశ్రమల కోసం స్పీడ్ ఆఫ్ డూయింగ్ అనే నినాదం, పర్యాటక రంగానికి పరిశ్రమల హోదా కల్పించడం, రహదారుల నిర్మాణం కోసం 4220 కోట్లు కేటాయింపు, వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు వంటివి చూస్తుంటే గత ప్రభుత్వంలా ఓట్ల కోసం కాకుండా రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలను మాత్రమే దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన అత్యుత్తమమైన బడ్జెట్ అని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.



# అనుమతులు లేకుండా వృక్షాలను తొలగిస్తే

## కఠిన చర్యలు ఆర్ అండ్ బి శాఖ

**కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 28 :** కొయ్యలగూడెం ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఎటువంటి అనుమతులు పత్రములు, లేకుండా ప్రభుత్వ స్థలములో ఉన్న చెట్లను నరికి ప్రభుత్వ ఖజానాను, దోచుకుంటున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గెస్ట్ హౌస్ ఆవరణంలో ఉన్నటువంటి చెట్లను . మిషన్లో, యంత్ర పరికరాల ద్వారా తొలగించి కలపను బేరన్ క్యూరింగ్ కు ఉపయోగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీనిపై రోడ్లు భవనముల శాఖ డివిజనల్ అధికారి హరికృష్ణ ను వివరణ కోరగా గత నెలలో కూలినటువంటి వేప చెట్టుకు మాత్రమే టెండర్ పద్ధతిలో గుత్తేదారునికి వేలంపాట ద్వారా నిర్వహించామని,



ఆవరణంలో మిగిలిన భారీ వృక్షాలకు తొలగించుటకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా వృక్షాలను తొలగిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# చిత్తపూరులో ఐదు లీటర్ల సారా స్వాధీనం

**చాట్రాయి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** చాట్రాయి మండలం చిత్తపురు గ్రామములో జరిపిన దాడులలో బొల్లికొండ సావిత్రి ని అదుపులోనికి తీసుకోని 5 లీటర్ల నాటు సారాయిని స్వాధిన పరచుకొని ఆమెకు సారా సరఫరా చేస్తున్న వడిత్య పై కూడా కేసు నమోదు చేసినట్లు ఏలూరు జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి.హెచ్.అజయ్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ వై.వి.యన్.యస్.ఫణి కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు .



# చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ నిర్వహించిన రవాణా శాఖ

**జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త:** మండలంలోని వేగవరం చెక్ పోస్ట్ వద్ద సేల్ టాక్స్ , రవాణా శాఖ , మార్కెట్ యార్డు అధికారుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలు చెందిన పత్రాల పరిశీలన చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పలు వాహానాలకు అపరాధ రుసుము విధించారు.



# అత్తిలిలో టైలర్స్ డే

**అత్తిలి - ఫిబ్రవరి 28 ( ప్రభాత వార్త ):** అత్తిలి లో కుట్టుమిషన్ కనుగొన్న విల్లియమ్ హౌ పుట్టునరోజు సందర్భంగా టైలర్స్ దేను నిర్వహించారు . బిసి కమ్యూనిటీ హాల్ లో జరిగిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు సీఎస్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొల్లి మోహనరావు , కొరిపల్లి హరి టైలర్ల సమస్యలపై మాట్లాడారు . టైలర్ చిక్కా శ్రీను మృతిచెందగా భార్య లక్ష్మి కి సంఘం తరపున ఆర్థిక సహాయం అందచేశారు . సంఘ ఉపాధ్యక్షుడు జయకృష్ణ కార్యదర్శి కె . అప్పారావు , జాయింట్ కార్యదర్శి ఈ ప్రసాద్ , కోశాధికారి ఎన్ . మురళి , ఆర్ ఆర్ టైలర్స్ రాము , పిల్లి రమణ , తిరునగరి శ్రీను ఇంజేటి రవి తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ గ్రిగ్స్ పోటీలలో గుమ్ములూరు విద్యార్థులు ప్రతిభ

**పోడూరు, ఫిబ్రవరి-28, ప్రభాతవార్త:** పెనుమంట్ర మండలం మార్టేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 24, 25వ తేదీలలో జరిగిన గ్రిగ్స్ పోటీలలో మండలంలోని గుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ పోటీలలో ప్రతిభను చాటారు. డిస్కస్-త్రో లో కె. మల్లేశ్వరరావు మొదటి స్థానం, కె. గౌతమ్ మూడవ స్థానం సాధించగా, షాట్ పుట్ లో కె.గౌతమ్ రెండవ స్థానం సాధించి విజేతలుగా గెలుపొందారు. అదే విధంగా త్రో బాల్ విన్నర్స్ బాలురు, రన్నర్స్ బాలికలు గెలుపొందారు. వీరికి మంచి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఆంజలిని, విద్యార్థులను పాఠశాల ప్రధాన



ఉపాధ్యా యులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ తానేటి విజయ్ కుమార్ తదితరులు అభినందించారు.

# వెలగపాడు గ్రామంలో నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడి

**చింతలపూడి... ప్రభాత వార్త :** చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో గల టి.నరసాపురం మండలం వెలగపాడు గ్రామములో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా వెలగపాడు గ్రామములో ఊరు శివారు అటవీ ప్రప్రాంతం లో ప్లాస్టిక్ డ్రమ్ లలో నిల్వ ఉంచిన (400) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, దానికి సంభందిత వ్యక్తి గురించి తదుపరి ప్రాథమిక దర్యాప్తు జరుగుచున్నది ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎన్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!



# టీడీపీ తీర్థం పుచ్చుకున్న ద్వారకాతిరుమల జడ్పీటీసీ చిగురుపల్లి

**ద్వారకా తిరుమల ప్రభాతవార్త :** ద్వారకాతిరుమల మండల జడ్పిటిసి చిగురుపల్లి సామ్యేల్ శుక్రవారం గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పలా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీ తీర్థం ఇచ్చి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# వివేకానంద పాఠశాలలో జాతీయ విజ్ఞాన ప్రదర్శనలు

పెనుమంట్ర, ఫిబ్రవరి-28, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు వివేకానంద పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని విజ్ఞాన ప్రదర్శన శుక్రవారం ఘనంగా జరిగింది.. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వివిధ విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. న్యూక్లియర్ ఆటోనమిక్ శాస్త్రవేత్త డా. యం. యన్. వి. విశ్వనాథం పాల్గొని విద్యార్థులను అభినందిస్తూ"విజ్ఞానం మన దేశ అభివృద్ధికి కీలకం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడతాయి''అని అన్నారు.మరొక అతిథి మానవతా సంస్థ అధ్యక్షులు కర్రి కృష్ణారెడ్డి మాట్లాడుతూ"విద్యార్థుల కృషి, ఆసక్తి ప్రశంసనీయం అని అన్నారు. విజ్ఞానంతో కూడిన ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నందుకు పాఠశాల డైరెక్టర్ గుడిమెట్ల రామారెడ్డిని, సైన్సు ఉపాధ్యాయులను అభినందించారు. ముఖ్యంగా, విద్యార్థులు రూపొందించిన సౌరశక్తితో



నడిచే మోడళ్లు, స్వయం నియంత్రిత రోబోట్స్, ఎకో-ఫ్రెండ్లీ ఇన్నోవేషన్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ జాతీయ విజ్ఞాన దినోత్సవం, విద్యార్థుల్లో విజ్ఞాన పట్ల ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, వారిలో కొత్త ఆలోచనల మేల్కొల్పడానికి ఉపకరించింది.

# దర్జీల జీవితాలలో దర్జా లేదు - సిపిఐ నేత ఆనందం

చాట్రాయి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : దర్జీల జీవితాలలో దర్జా కోల్పోయారని వ్యవసాయ కార్మిక సంఘం చాట్రాయి మండల కార్యదర్శి కొమ్ము ఆనందం అన్నారు. శుక్రవారం టైలర్స్ డే సందర్భంగా చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో మహిళలతో టైలర్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు కడుపునిండా అన్నం పెట్టిన వృత్తి నేడు కడుపునింపటం లేదని రెడీమేడ్ ఫ్యాషన్స్ దుస్తులు వచ్చి వీరి వృత్తిని కోలుకోలేని దెబ్బ కొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో వారి జీవితాలు దిన దిన గండంగా మారిపోయిందని చెప్పారు. ప్రభుత్వం టైలర్ల జీవితాలలో వెలుగు నింపేందుకు దృష్టి పెట్టాలని ఆయన కోరారు. చేతివృత్తులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన



కోరారు.కొత్తగా వచ్చిన మోడ్రన్ డ్రెస్సెస్ జీన్స్ ఫాన్స్ వల్ల తమకు చేతినిండా పని దొరకడం లేదని గత కాలంలో దర్జాగా బ్రతికిన దర్జీల జీవితాలు నేటి సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్దీ తమ వృత్తులు అంతరించిపోతున్నాయని పలువురు టైలర్స్ వాపోయారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా టైలర్లు పాల్గొన్నారు.

# చేతివృత్తి వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది
## జేష్ఠ రామకృష్ణ పట్టణ అధ్యక్షుడు




కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 28: టైలర్ల అభివృద్ధికి కృషి చేస్తాం అని టిడిపి పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణారావు అన్నారు.. టైలర్ దినోత్సవ సందర్భంగా శ్రీ విలియంహౌ గణపతి రామ టైలర్స్ సేవ సంఘం ఆధ్వర్యంలో కొయ్యలగూడెం పట్టణంలో వినాయకుని ఆలయం వద్ద టైలర్స్ డే ను సంఘ అధ్యక్షుడు తాడిగడప ఆంజనేయరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. జేష్ట రామకృష్ణ మాట్లాడుతూ చేతి వృత్తుల వారి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, టైలర్ల అభివృద్ధికి కొయ్యలగూడెం పట్టణం నుండి తమ వంతు సహాయ సహకారాలు అందజేసి వారి ఎదుగుదలకు కృషి చేస్తామని తెలిపారు . అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి. చినబాబు, మట్ట. సూర్యచంద్రం, ఉప సర్పంచ్ సంకు. కొండలరావు, రామదాసు. వెంకటరమణ, చెప్పుల. మధుబాబు, సంకు. కృష్ణ, టైలర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కాలనీలో నూతన బోర్లు ఏర్పాటు

కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 28: కాలనీలో మంచినీటి సదుపాయం ఏర్పాటు చేసినట్లు పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో పరింపూడి పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీలు ఇవ్వడం జరిగిందని, కాలనీలు ఇచ్చినప్పటికీ కనీస సదుపాయాలు లేక ఇల్లు నిర్మించుకోవడానికి నీరు కూడా లేకపోవడంతో ఇళ్ళ నిర్మాణం మధ్యలోనే నిలిపివేయడం జరిగిందని. గృహ నిర్మాణ శాఖ ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ శాఖ పర్యవేక్షణలో విద్యుత్ శాఖ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వగా పేద ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి, మోటార్ బోరు ద్వారా నీరు సరఫరా చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

కొయ్యలగూడెం ప్రభాత వార్త ఫిబ్రవరి 28 :కుంతలగూడెం ప్రాథమికోన్నత పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ముందుగా డాక్టర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాయపూడి వెంకటరమణ మాట్లాడుతూ, సివి రామన్ కనుగొన్న ,రామన్ ఎఫెక్ట్, అనే పేరు కారణంగా భారతదేశానికి ఎనలేని ఖ్యాతిని తెచ్చానన్నారు. అందువల్ల భారతదేశము ఈ రోజున విజ్ఞాన శాస్త్రంలో ప్రపంచ స్థాయిలో పేరు తెచ్చుకుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని బాలబాలికల్లో సైన్స్ పట్ల మక్కువ అవగాహన



పెంపొందించుకొని, స్ఫూర్తిని పొందాలని అదే మనము సివి రామన్ కి ఇచ్చే ఘనమైన నివాళి అని రాయపూడి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే అమృత కెఏసేపు,కే రూత్ పాలేనా, బాల బాలికలు పాల్గొన్నారు

# ధర్మాజీ గూడెం శ్రీ విద్య హై స్కూల్ నందు నేషనల్ సైన్స్ డే

లింగపాలెం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని శ్రీవిద్య హై స్కూల్ ధర్మాజీగూడెంలో ఈరోజు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్ వర్క్స్ ను వీక్షించి విద్యార్థిని విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.




# ఏజెన్సీ చట్టాలు తొలగిస్తున్నట్లు ప్రచారం చేస్తే సహించేది లేదు -ఎమ్మెల్యే చిర్రి

జీలుగుమిల్లి, ఫిబ్రవరి -28, ప్రభాతవార్త: ఏజెన్సీ చట్టాలను తొలగిస్తున్నట్లు తప్పుడు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కేసులు తప్పవని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హెచ్చరించారు. శుక్రవారం ఆయన మండలంలోని బర్రింకలపాడు ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలను తొలగిస్తుంది అంటూ చెడు ప్రచారం చేస్తే ఊరుకోమన్నారు. ఏజెన్సీలో గిరిజన చట్టాల అమలు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏజెన్సీ చట్టాలను తొలగించడం సాధ్యం కాదన్నారు. గిరిజన అభివృద్ధికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది కాబట్టే ఇటీవల పీసా కమిటీ ఎన్నికలు నిర్వహించమని తెలిపారు. ఏజెన్సీ చట్టాలపై తప్పుడు



ప్రచారం చేస్తే తస్మాత్ జాగ్రత్త అని ఎమ్మెల్యే బాలరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు పసుపులేటి రాము, బుట్టాయిగూడెం జనసేన పార్టీ మండల కార్యదర్శి పూనెం రాజా తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే ఫైన్ తప్పనిసరి

ఏలూరు క్రైమ్, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త :ఈ నూతన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం, మార్చి 1 నుండి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు విధించనున్నారు అని ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు ప్రజలకు ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియ చేసినారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్, ప్రమాదకరంగా వాహనం నడిపించడం, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, సీట్ బెల్ట్ లేకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు గణనీయమైన జరిమానాలు విధిస్తారని, ఈ మార్పుల ప్రకారం, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించకుంటే భారీ మొత్తంలో జరిమానా చెల్లించాల్సి వస్తుంది అని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు.



# జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ఆగిరిపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :స్థానికజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ పోటీల్లో కృష్ణా జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను వీరికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులైన ఎన్ శివ నాగేంద్రరావు, సుగుణ రావు, ఉమామహేశ్వరి లను ప్రధానోపాధ్యాయురాలు పులి పుష్పలత శుక్రవారంఅభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

ఆగిరిపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : స్థానిక వరాహ పుష్కరణ సమీపంలో శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా విశేష పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. బుధవారం స్వామివారికి ఉదయమే మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృత ఫలాభిషేకం, అలంకరణ, శ్రీ శోభనాద్రి లక్ష్మీనరసింహ వేద శాస్త్ర పాఠశాల వేద విద్యార్థులచే చతుర్వేద పారాయణం, రుద్ర హోమం, గ్రామోత్సవం, బాలా త్రిపుర సుందరి అమ్మవారికి మహిళలచే సారె సమర్పణ, 25 జంటలతో



వైభవంగా కళ్యాణ ఉత్సవం జరిగింది . గురువారం భక్తులచే అన్నదాన వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఆలయ కమిటీ, భక్తులు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## రంగాపురం ఇండియన్ పబ్లిక్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం




లింగపాలెం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త....లింగపాలెం మండలం,ములగలంపాడు గ్రామంలో గల ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు అనేక రకాలైన సైన్స్ ప్రాజెక్టను తయారు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ ప్రధానోపాధ్యాయులు మరియు సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికి తీయడంలో భాగంగా అనేక ప్రాజెక్టులను తయారు చేయడం జరిగింది

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుక



అత్తిలి- ఫిబ్రవరి 28 ( ప్రభాత వార్త)::బల్లిపాడు మదన గోపాల్ మోడల్ స్కూల్ ల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుక జరిపారు. డైరెక్టర్ తిరుపతి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేమన్నారు.ప్రపంచాన్ని శాసి స్తున్న సైన్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండలన్నారు. ఈ సందర్భంగా భారత వైజ్ఞానిక యోధుడు డా. సివి. రామన్ కి నివాళులు అర్పించారు. పాఠశాల సొసైటీ అధ్యక్షుడు ఎన్.శివకృష్ణ, ప్రిన్సిపాల్ నీలం అనిత, వైస్ ప్రిన్సిపాల్. టి. గీతా భారతి, ప్రధానోపాధ్యాయుడు బాడిగ నాగేశ్వరరావు, ఇన్ చార్జ్ ఆకుల శ్రీనివాసరావు, ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్



లింగపాలెం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : అసెంబ్లీ సమావేశం లో సహచర శాసన సభ్యుల వారితో కలసి పాల్గొన్న గౌరవ చింతలపూడి శాసనసభ్యులుసొంగా రోషన్ కుమార్ ఆలోపి స్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు కలర్ ప్రింటర్ బహూకరణ.



అత్తిలి- ఫిబ్రవరి 28 ( ప్రభాత వార్త ):ముప్పర్తిపాడు యుపి పాఠశాలలో 2003-04 బ్యాచ్ - 7వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు 15 వేలు విలువ చేసే కలర్ ప్రింటర్ బహుకరించారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరగడం కోసం వారి వంతు కృషి చేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.గ్రామ సర్పంచ్ కర్రి రాధా లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, విద్యాదాత అల్లూరి బదరీ నారాయణ, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల ను అభినందించారు.

## ఆధార్ కేంద్రం తనిఖీ



అత్తిలి - ఫిబ్రవరి 28 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఉరదళ్లపాలెం లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎం . ప్రభాకరరావు తనిఖీ చేసారు . ఓ నుండి 6 సంవత్సరాల లోపు పిల్లల ఆధార్ నమోదుతో పాటు ఇప్పటికే ఆధార్ కార్డు కలిగినవారి ఆధార్ లలో చేర్పులు మార్పులను పరిశీలించారు. డిఎల్డి ఓ తో పాటు ఎంపిడిఓ పి శ్యామ్యూల్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భావనారుషి వార్షికోత్సవం

అత్తిలి - ఫిబ్రవరి 28 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం మంచిలి గ్రామంలో పద్మశాలి కులస్తుల కులదైవం భావనా ఋషిస్వామి వారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు గ్రామంలో సూలాలు , ప్రభలతో మేళతాళాలతో ఊరేగింపు ఉత్సవం నిర్వహించారు. ఉత్సవకమిటీ అధ్యక్షుడు యూ. శ్రీనివాస్ , కార్యదర్శి మోములేటి ప్రసాద్ , కోశాధికారి మోమ్ములేటి శ్రీనివాస్ , బోడా నరసింహమూర్తి , వెలిదిండి సత్యనారాయణ , పెండెం రాంబాబు , బోసుకొందా సత్యనారాయణ గ్రామ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవాలి

ఆగిరిపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : ఆగిరిపల్లి సమీ పాన గలయన్ ఆర్ ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల లోని ఘన వ్యర్థాలను క్షేత్ర స్థాయిలోనే సశాస్త్రీయ విధానాల లతో సేకరణ, స్థిరమైన నిర్వహణ, పునర్వినియోగం, పర్యవేక్షణ సేకరించిన సేంద్రీయ వ్యర్థాలను నాడెప్ సేంద్రీయ ఎరువు తయారీ లను చేయడం వంటి ఆధునిక ప్రక్రియల ద్వారా పర్యావరణాన్ని, మానవాళి మనుగడను కాపాడుకోవడానికి అమలు చేయవల్సిన విధి-విధానాలపై సదస్సును నిర్వహించి, కళాశాల నందు మొక్కలను నాటారు.

# గృహ నిర్మాణం పై సమీక్ష

అత్తిలి - ఫిబ్రవరి 28 ( ప్రభాత వార్త ):అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ భీమవరంఈఈ బి వి రమణ , హౌసింగ్ డి ఈ ప్రసాద్ ఎంపీడీఓ పి.శ్యామ్యూల్ అధ్యక్షతన హౌసింగ్ 2.ఓ, హౌసింగ్ స్టేజి కన్వర్షన్, తదితర అంశములపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం అత్తిలి మండలం ఉరదాళ్లపాలెం గ్రామం లేఔట్స్ లో అప్షన్ ఈఈఈ హౌసెస్ ఫీల్డ్ తనిఖీ చేసి లబ్ధిదారులకు హౌసింగ్ ఈ ఈ రమణ అవగాహనకల్పించారు.



## రెడ్ జోన్ లో మాత్రమే చికెన్ తినకూడదు :కలెక్టర్ నాగరాణి

భీమవరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :రెడ్ జోన్ లో మినహా జిల్లా అంతటా గుడ్లు, చికెన్ నిరభ్యంతరంగా తినవచ్చునని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చెప్పారు. జిల్లాలో వేల్పూరు గ్రామములోని కృష్ణా నందం కోళ్ల పారం నుండి ఒక కిలోమీటర్ పరిధిలో, పెదతాడేపల్లి గ్రామములోని రామలక్ష్మి కోళ్ల పారం నుండి ఒక కిలోమీటర్ పరిధిలో మినహా జిల్లాలోని అన్ని గ్రామాలలో గుడ్లు మరియు చికెన్ అమ్ముట, కొనుటకు ఏ విధమైన ఆంక్షలు లేవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ప్రజలు ఏ విధమైన అపోహలు లేకుండా ఉడికించిన గుడ్లు, ఉడకబెట్టిన కోడి మాంసము తీసుకోవచ్చని తెలిపారు. చికెన్ మరియు గుడ్లు షాపులు, రెస్టారెంట్ యజమానులు వ్యాపారాలు కొనసాగించ వచ్చునని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



## పశు వ్యాధి నియత్రణ పధకం వినియోగించుకోవాలి :కలెక్టర్

భీమవరం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : జిల్లాలోని పశువుల రైతులు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకమును సద్వినియం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.శు క్రవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం గోడపత్రికను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. మార్చి ఒకటి నుండి మార్చి 30 వరకు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగా



వేయడం జరుగుతుందని తెలిపారు. గోడ ప్రతి ఆవిష్కరణలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ, డిడి జవ్వారు హుస్సేన్, సహాయ సంచాలకులు గేదెల సత్యనారాయణ పాల్గొన్నారు.

## అందరూ ఇంట్లో ఉండగానే భారీ చోరీ

అదను చూసి గదిలోకి చొరబడ్డాడు. అయితే బీరువా తలుపులు తీసినప్పటికీ వీరమణికి మెలకువ రాకపోవడంతో బంగారం, వెండి ఆభరణాలు, నగదు తీసుకుని పరారయ్యాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తణుకు రూరల్ ఎస్సై కె.చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని తాడేపల్లిగూడెం డీఎస్పీ డి.విశ్వనాథ్, తణుకు రూరల్, పట్టణ సీఐలు కృష్ణకుమార్, కొండయ్య, ఎస్సై ఆదినారాయణలతోపాటు క్లూస్ టీం పరిశీలించి ఆధారాలు సేకరించారు.

తెలిసిన వాళ్ల పనేనా.?

తణుకు మండలం పైడిపర్రు గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన చోరీ ఘటనపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. గ్రామానికి చెందిన తాటికాయల వెంకటేశ్వరరావు, వీరమణి దంపతులు నివాసం ఉంటున్న ఇంట్లోకి చొరబడిన దుండగుడు బంగారు, వెండి ఆభరణాలతోపాటు నగదును ఎత్తుకెళ్లాడు. అయితే ఆకుల వారి వీధి నుంచి కనీసం బైక్ కూడా వెళ్లని చిన్నపాటి సందులో చోరీ జరిగిన ఇల్లు ఉంటుంది. అయితే తెల్లవారుజామున అదీ ఇంట్లో కుటుంబ సభ్యులు ఉండగానే ఇంట్లోకి చొరబడి సొత్తు ఎత్తుకెళ్లడం పట్ల పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సొత్తు పోగొట్టుకున్న కుటుంబ సభ్యులకు సంబంధించిన అన్ని వివరాలు తెలిసిన వ్యక్తులే ఈ చోరీకు పాల్పడ్డారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. చోరీ చేస్తున్న సమయంలో వీరమణికి సైతం మెలకువ రాకపోవడానికి వచ్చిన నిందితుడు ఏదైనా స్ప్రే చేశాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి రోజు ఇంటి యజమాని తెల్లవారు జామున అదే సమయానికి నిద్ర లేచి కాలకృత్యాలకు వెళతారని దీన్ని అదనుగా తీసుకుని చోరీకు పాల్పడటంతో ఆ దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చోరీ జరిగిన ప్రాంతంతోపాటు సమీపంలోని సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను సేకరించే పనిలో పోలీసులు ఉన్నారు. సంఘటనా స్థలంలో ఆధారాలతోపాటు వేలిముద్రలను క్లూస్ టీం సేకరించింది.

# దేశం గర్వించదగిన శాస్త్రవేత్త సివి రామన్

పోడూరు, ఫిబ్రవరి-28, ప్రభాతవార్త: భారతదేశం గర్వించదగ్గ గొప్ప భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ అని పాలకొల్లు మండల విద్యాశాఖ అధికారి గుమ్మళ్ల వీరస్వామి, లావణ్య హాస్పిటల్ అధినేత స్వరూప్ అన్నారు. శుక్రవారం స్థానిక జి వి ఎస్ వి ఆర్ యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన వీరు మాట్లాడుతూ 1930లో నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి భారత భౌతిక శాస్త్రజ్ఞుడు సివి రామన్ అని అన్నారు. 1986 ఫిబ్రవరి 28 నుంచి జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం సూచించారు అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన పలు ప్రాజెక్టును పరిశీలించి విద్యార్థులు అభినందించారు. అనంతరం ఆయన



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి. ఉ పాధ్యాయులు .త్రిమూర్తులు. పాల్గొన్నారు.

# ప్రతిభలో ఘనంగా నేషనల్ "సైన్స్ డే

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజు ఫిబ్రవరి 28. ఆరోజును నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటారు. ఈ సందర్భంగా స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా "సైన్స్ ఫెస్ట్" ను నిర్వహించారు. ముందుగా అకాడమిక్ డైరెక్టర్ సుభాష్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ సరోజా రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సింధూష రెడ్డి, ప్రతిభ సైన్స్ ఉపాధ్యాయులు, అమెరికా టెక్సస్ లో జూనిపర్ నెట్వర్క్స్ నుండి వచ్చిన శ్రవణ్ వర్మ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. మూడు క్యాంపస్ల విద్యార్థులు కూడా వారి వారి క్యాంపస్లలో రకరకాల ప్రాజెక్టులు చేసి చూపరులను ఔరా అనిపించారు. డైరెక్టర్ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధికి సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని చిన్నారుల



మెదడులలో దాగి ఉన్న శాస్త్రీయ ఆలోచనలను కార్యరూపంలోకి తేవడమే తమ లక్ష్యం అని తెలిపారు.

# సైన్స్ డే ప్రాధాన్యతను గుర్తించాలి

దెందులూరు,ఫిబ్రవరి-28, ప్రభాతవార్త. :దెందులూరు సైన్స్ డే ప్రాధాన్యతను విద్యార్థులు తల్లిదండ్రులు గుర్తించాలని అవగాహన పెంపొందించాలని శ్రీ సాయి హై స్కూల్ డైరెక్టర్ బోయపాటి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం గంగన్నగూడెం సాయి హైస్కూల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బోయపాటి సాయి బాబా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు సంయుక్తంగా సైన్స్ డే నిర్వహించారు వివిధ రకాల అంశాలు ప్రాధాన్యతలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించారు.



# డివైడర్ను ఢీకొన్న అంబులెన్స్

ఏలూరు, ఫిబ్రవరి 28,ప్రభాత వార్త :మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న అంబులెన్స్ అదుపుతప్పి డివైడర్ను ఢీకొని బోల్తా పడిన ఘటనలో అంబులెన్స్ లో ప్రయాణిస్తున్న పేషెంట్తోపాటు అంబులెన్స్ డ్రైవర్ కు గాయాలైన ఘటన భీమడోలు షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రోగిని తాడేపల్లిగూడెం నుండి విజయవాడ తరలిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో అంబులెన్స్ డ్రైవర్ అతని అసిస్టెంట్ రోగి బంధువు కు గాయాలయ్యాయి .. సమాచారం అందుకున్న 108 సిబ్బంది రోగిని, రోగి బంధువును విజయవాడ తరలించి అంబులెన్స్ డ్రైవర్, అసిస్టెంట్ను తాడేపల్లిగూడెం తరలించారు.



